ఆముక్తమాల్యద ముందు భాగం (గ్రంధ పరిచయం, ఉపోద్ఘాతం, రచయిత నిర్ధారణ, కథ, పాత్రల శీల వర్ణనం, వగైరా) మొత్తం 88 పేజీల స మీక్ష, కట్టా మూర్తి, 16 అక్టోబర్2006.

1. గ్రంధ ప్రత్యేకత: తెలుగు ప్రభంద గ్రంధాలలో ఇది ఒక రత్నం. దీని కథా వస్తువు మహాభారతంలాంటి సంస్కృతగ్రధాలనుంచి రాలేదు, ద్రావిడ గ్రంధాలనుంచి గ్రహింపబడింది. దీని ప్రత్యేకతలు: సామ్రాజ్యాన్ని ఏలే ఒక మహారాజు, ఒక క్షత్రియుడు రాశిన ఏకైక తెలుగు ప్రభంద కావ్యం; పదాల లాలిత్యం, రసపుష్టి అంతగా కనిపించవు ఈ కావ్యంలో; దీర్ఘసమాసాలతో కఠినశైలిలో ఉన్నప్రభంద కావ్యం ఇది. శృంగారం కొన్నిచోట్ల కనిపించినా, ఈ గ్రంధంలో కనపడే ప్రధాన రసం భక్తి రసం.

2. రచయిత నిర్ధారణ: గ్రంధం ఆరంభంలో, జలజాక్షుడు కలలో కనపడి

రసమంజరీ మధురకావ్య
రచన మెప్పించి కొంటి గీర్వాణ భాష
నాంధ్రభాష యసాధ్యంబె యందు నొక్క
కృతి వినిర్మింపు మిక మాకు బ్రియముగాగ

అని ఆనతిచ్చినట్లు తన ఆస్థానపండితులతో శ్రీకృష్ణదేవరాయలు చెప్పినట్లూ, వారువెంటనే "సాహితీ సమరాంగణ సార్వభౌమ కృష్ణరాయేంద్ర కృతి వినిర్మింపు" మని ప్రోత్సాహించినట్లూ, చెప్పబడింది.

ప్రతి చాప్టరుచివరా "కృష్ణ వసుదాధ్యక్షోదితాముక్తమాల్యద" వగైరా మకుటాలు ఉన్నాయి. రాయలు ఈ గ్రంధం రచించాడని చెప్పడానికి ఇవి సాక్ష్యాలు.

కానీ గ్రంధంలో అల్లసాని పెద్దన్న రాసిన మనుచరిత్రలో వాడిన సమాసాలు చాలాచోట్ల కనపడతాయి. అందుకని కొందరు "ఒక రాజు ఇంతగొప్పకావ్యం రాయడం నమ్మశక్యం కాదు, పెద్దన్నే దీన్ని రాశిఉంటాడు" అని వాదించారు. గ్రంధంయొక్క రచనశైలిని మనుచరిత్ర రచనశైలితో statistical analysis-తో బాగా పోల్చి, ఈ గ్రంధాన్ని ఒక క్షత్రియుడే రాశి ఉండాలి, పెద్దన్నలాంటి బ్రాహ్మణుడు దీన్ని రాయలేడు అని ఋజువుచేశి, ఇది రాయలు రాశిందే అని సమర్ధించారు ఇక్కడ.

3. గ్రంధం పేరు వివరణ: తమిళ్‌నాడు వైష్ణవమతంలో 12-గురు ఆళ్వారులు ప్ర సిద్ధులు. వారిలో పెరియాళ్వార్విష్ణుచిత్తుడు అనే ఆయన. కథలోని ముఖ్యపాత్రలు ఈ విష్ణుచిత్తుడు, అతని పెంపుడు కూతురు గోదాదేవి అనే ఆవిడా. ఈవిడ ఒకేఒక స్త్రీ ఆళ్వార్ అందుకనే ఈమెను "ఆండాళ్ అనికూడా పిలుస్తారు. అందుకనే ఈ గ్రంధానికి "విష్ణుచిత్తీయం" అని రెండవ పేరు కూడా ఉంది.

విష్ణుచిత్తుడు ప్రతి ఉదయం ఒకపూలదండ చేశి, శ్రీహరికి అర్పించమని కూతురుకు ఇచ్చేవాడు. ఆమె ఆ దండను ముందు తాను ధరించి, నూతినీటిలో దానితో తన అందంచూసుకొని, అప్పుడు ఆ దండను శ్రీహరికి వేశేది. ఆముక్త=

ధరించి విడిచిన, మాల్య = పూలదండ, ద = ఇచ్చినది; కనుక ఆవిడకూ, ఈ గ్రంథానికీ "ఆముక్తమాల్యద" అనే పేరు వచ్చింది.

4. తమిళమూలం కాలం: కథావిషయం ఒక పాండ్యరాజు పరిపాలనకాలంలో జరిగింది. దీని కాలం 3056 BC నుంచి 900 AD లోపల ఉండవచ్చని సూచించే నిదర్శనాలను చాలా ఇక్కడి వివరించారు.

5. ముఖ్య కథ: కావ్యంలో 4 భాగాలున్నాయి. (i) విష్ణుచిత్తవిజయము, (ii) యామున చరిత్ర, (iii) చం డాల బ్రహ్మరాక్ష సంవాదం, (iv) గోదాకళ్యాణం. (ii), (iii) లకు ముఖ్య కథతో సంభంధం లేకపోయినా, ఏదో ఒకవిధంగా సందర్భాన్ని కల్పించి కావ్యంలో వాటిని అతికించాడు రచయిత. (i), (iv) కావ్యంలోని ముఖ్య భాగాలు.

పాం డ్యదేశంలోని విల్లిపుత్తోరు నగరంలో విష్ణుచిత్తుడనే విష్ణు భక్తుడున్నాడు. ప్రతిఉదయం వటపత్రశాయి పేరుతో తమనగరంలో వెలశిన విష్ణుమూర్తికి పూలదండతో పూజచేసేవాడు అతను. ఇతణ్ణి గొప్ప విష్ణు భక్తుడుగానూ, చదువురాని, ప్రపంచజ్ఞానంలేనివాడుగానూ వర్ణించాడు రచయిత. అందుకనే కాబోలు, పత్ని ఉన్నా ఇతనికి పిల్లలు లేరు!

అప్పుడు మధుర రాజధానిగా పాండ్యరాజు మత్స్యధ్వజుడు పరిపాలిస్తున్నాడు. ఒకవెన్నెలరాత్రి ఈ రాజు తన ప్రియురాలి ఇంటికి నడచి వెళ్తోంటే, దారిలో ఒక వీధి అరుగుపై కొందరు బ్రాహ్మణులు మాట్లాడుకుంటున్న భక్తివిషయాలు చెవినబడి అతనికి జ్ఞానోదయం కల్గుతుంది. ముక్తిపొందడానికి ఏది మంచిమార్గం? అనే విషయంపై చర్చ జరపడానికి, వాళ్ళని తన సభకు పిలుస్తాడు. సభలో ఒకస్థంభానికి బంగారునాణాలమూట వేలాడదీశి, చర్చలో గెలిచినవారికి ఆ మూట ఇస్తానని చెప్తాడు.

విల్లిపుత్తూరులో విష్ణుచిత్తుడుకి కలలో వటపత్రశాయి కనపడి, ఈ చర్చలో పాల్గిన్నమంటాడు. "విద్యావిహీనుణ్ణి అని జంకవద్దు, నీ నాలుకపైకి నేనుచేరి నువ్వుగెలిచేటట్లుచేస్తాను. గెలిచి మన విశిష్టాద్వైతపు వైష్ణవమతాన్ని స్థాపించు" అన్నాడు వటపత్రశాయి స్వామి.

విష్ణుచిత్తుడు అలానే వెళ్ళి చర్చలో పాల్గొని గెలుస్తాడు. అప్పుడు బంగారునాణేల సంచి దానంతతదే తెగి అతని ముందు పడ్తుంది. ఇలా వైష్ణవమాతాన్ని స్థాపించి ధనవంతుడయినా పూర్వంలాగానే గొప్ప భక్తుడిలా నివసిస్తుంటాడు విష్ణుచిత్తుడు.

ఒకరోజు తనతులసివనంలో తవ్వుతుండగా అతనికి ఒక పసిపిల్ల కనపడుతుంది. ఆ పిల్లను ఇంటికి తీసుకుపోయి, గోదాదేవి అనిపేరుపెట్టి, పెంచుతాడు. పెరిగి ఆమె యుక్తవయస్కురాలు అవుతుంది. విష్ణుభక్తితో పెరిగి విష్ణువునే తనభర్తగా పొందాలని నిశ్చయించుకుంది.

ప్రతి ఉదయం తండ్రి దేవుడికి వెయ్యడానికి తయారుచేస్తున్న పూలదండను, అతనికి తెలియకుండా తనుముందు ధరించి దానితో తన అందాన్ని నూతినీటిలో చూసుకొని, అప్పుడు దేవుడికి వేసేది. ఒకరోజు ఈ చర్య తండ్రి కంటబడింది. అప్పుడతను కుతుర్ని "దేవునికర్పించే దండను నీవు ముందు వేశుకోవడం తప్పమ్మా" అని మందలిస్తాడు. ఆ రాత్రి

విష్ణుచిత్తుడికి కలలో స్వామి కనపడి “నీకూతురు భూమిపై అవతరించిన లక్ష్మీదేవి. నాకు రోజూ ఆవిడధరించిన పూలదండనే వెయ్యి” అని చెప్తాడు.

ఈవిడ విష్ణువును భక్తిరూపంలోనే కాక, అన్నివిధాలా తనభర్తగా కావాలని కోరుకుంటుంది. యుక్త వయస్సు చేరిన అందమైన కన్య గనుక, స్త్రీసహజమైన కామోద్రేకంతో భర్తగా విష్ణు సాంగత్యానికి తపిస్తూ ఉం టుంది.

శృంగారరసపోషణకు రచయితకు ఇది గొప్ప అవకాశం గదా, రాయలు ఈ అవకాశాన్ని ఎలా సద్వినియోగం చేసుకున్నాడో ఆ చాప్టర్ల చదువరులు తెలుపగలరు.

లోకానుభవంలేని విష్ణుచిత్తుడు తనకూతురి కామవేదనను అర్థంచేసుకోలేక, ఆవిడకు పిచ్చి పట్టిందనుకొని, వటపత్రశాయి స్వామికి విన్నవించుకుంటాడు. ఆస్వామి ప్రత్యక్షమయ్యి, గోదాదేవిని శ్రీరంగనాథస్వామి దగ్గరికి తీసుకువెళ్ళి వాళ్ళిద్దరికీ పెళ్ళి చెయ్యమని చెప్తాడు. మానవ రాజకుమారుడు రూపంలో రంగనాథస్వామి వచ్చి గోదాదేవిని వివాహం చేసుకోవడంతో కథ ముగుస్తుంది.